కథ

# తృష్ణదాహం

- లోగనాలక్ష్మీనాయుడు

సాయంకాలం సమయం.

అస్తమిస్తున్న సూర్య బింబం....గాలికి మెల్లగా తలూపు తున్న గులాబిమొక్క ....వాకిట్లో వాలుకుర్చీలో కూర్చుని వేడి వేడి టీ సిప్ చేస్తుంటే ఉదయం నుండి పడ్డ శ్రమ ఎగిరిపోయి మనసు ఉల్లాసంగా ఉత్తేజంగా ఉంది.

నవ్వినా....ఏడ్చినా...కన్నీళ్ళే వస్తాయి అన్నాడు మనసు కవి. నాకు మాత్రం రమ గుర్తొస్తుంది. రమ... ఎన్నాళ్ళనాటి రమ... ఏన్నాళ్ళనాటి రమ.

నవీన్ తీరని దాహంలో వరూధిని లాంటి రమ. ఎంత అద్భుతమైన ప్రేమ? అమలిన శృంగారం.

అందులో హీరో... ఏ దివ్యలోకాల నుండో దిగివచ్చే దేవతకోసం ఎదురు చూస్తుంటాడు. అది చదివిన తర్వాత నాకోసం కూడా ఒక దేవత వస్తుందని వేచి చూసాను.

రమ రూపంలో ఆ దేవత ప్రత్యక్ష మైంది.

చాలు...ఈజన్మకి చాలు! రమతో పంచుకున్న స్నేహం...పెంచుకున్న అనుబంధం...నాలో అప్పటివరకు గూడు కట్టుకున్న నైరాశ్యాన్ని పటాపంచలు చేసింది. నాలో నూతనోత్తేజం వెల్లివిరిసింది.

అప్పటివరకు ముభావంగా...తదేక ధ్యానంలో ఉన్నట్టు ఉండేవాడిని. రమ పరిచయంతో సెలయేటి తరగలా మారి పోయాను. అంతటి అద్భుత సౌందర్య రాశి...అమృతమూర్తి నావంటి సామాన్యుడ్ని ప్రేమించడమంటే చిన్న విషయం కాదు.

నేను ఏజన్మలోనో చేసుకున్న సుకృతంగా భావించాను.

రమ అందానికి ప్రతిరూపంలా ఉండేది. కలముఖానికి అల్చిప్పల్లాంటి కళ్ళతో...దానిమ్మగింజలతో పోటీపడే చక్కటి పలువరుసతో...నవ్వితే సొట్టలు పడే బుగ్గలతో...చూపరుల్ని ఆకర్షించే రమ అంటే మా క్లాసులో కుర్రకారు పడిచచ్చిపోయేవారు.

అందరితో కలివిడిగా కలిసిపోయే స్వభావం వలన రమని చాలామంది ప్రేమించారు. నాకంటే అందగాళ్ళు...అన్నీఉన్నవాళ్ళు రమకోసం క్యూ కడితే వాళ్ళతో నేనెక్కడ పోటీపడగలను?

> **ప్రతిక్షణం...మేమిద్దరం ఒకరి కోసం ఒకరం తపించి పోయినా... ఏనాడూ ఆమె ముందు నా ప్రేమ కోసం మనసు విప్పి చెప్ప లేదు. పొరపాటున నోరుజారి చెబితే జీవితాంతం నాకోసం ఉండి పోతుంది. ఇక ఎవరినీ పెళ్ళి చేసుకోదు. నాకోసం ఆమె జీవితం మోడు వారడం ఇష్టంలేక ఒక ఫైన్‌మార్నింగ్ ఆమెతో కలవ కూడదని నిశ్చయించు కున్నాను.**

అమ్మ - నాన్న రాత్రనకా...పగలనకా రెక్కలాడించినా డొక్కలు నిండని నిరుపేద కుటుంబంలో జన్మించిన నిర్భాగ్యుడ్ని. ఆ పేదరికానికి తోడు అమ్మ...అమాయకత్వం... నాన్న మూర్ఖత్వం..అన్నయ్య అజ్ఞానం, మొగుడొదిలేసిన అక్క దౌర్భాగ్యం మధ్య నన్ను చదివించే నాధుడేడి? పట్టించుకునే మనుషులేరి?

గుడ్డి దీపపు వెలుగులో చదువు సాగిస్తూ...క్లాసులో అందరికంటే నాకే ఫస్ట్ మార్కులొస్తుంటే సాటి విద్యార్థుల ఈర్ష్య అసూయల మధ్య పెరిగిన వాడ్ని.

ఒక ప్రేమలేదు, అనురాగం లేదు, ఆప్యాయతలేదు. స్కూలు నుండి ఇంటి కొచ్చేసరికి అమ్మ కర్రలు తేవడానికి అడవికి వెళ్ళిపోయేది. నాన్న కూలికోసం బజారుకెళ్ళి పోయేవాడు. చీటికి, మాటికీ కట్నం డబ్బులు తెమ్మనే బావమీద కోపం అక్క నామీద చూపించి నా బంగారు బాల్యాన్ని బద్దలు చేసేది.

అటువంటి దౌర్భాగ్యస్థితిలో రాత్రు ళ్ళు ఆరుబయట పడుకుని ఆకాశంకేసి చూస్తూ కన్నీళ్ళతో కడుపు నింపుకునేవాడిని. కడుపులోని పేగులు ఆకలికి అల్లల్లాడుతుంటే ఏ అర్ధరాత్రో నిద్రపోయేవాడిని.

బంగారం లాంటి బాల్యం బండల పాలైనా పదోతరగతి ఫస్ట్‌క్లాస్‌లో పాసై కాలేజీలో జాయినయ్యేసరికి నాజీవితంలో కొత్త వెలుగు తొంగిచూసింది.

రమ...మొదటిసారి చూడగానే నేను ఎన్నాళ్ళనుండో ఎదురుచూస్తున్న స్త్రీమూర్తి ఆమే అన్పించింది.

నేనేదో....నాపనేదో అన్నట్టుండే నేను రమను ఆకర్షించగలిగాను. రమకోసం అందరూ అర్రులు చాస్తుంటే నా మనసె రిగినట్టు రమ నాతో చనువుగా మెలిగేది.

మా స్నేహం వుష్పించి ప్రేమ సువాసనలు వెదజల్లడానికి ఎంతోకాలం పట్టలేదు. అయినా నేను ఏనాడూ పెళ్ళిమాట ఎత్తలేకపోయాను.

రమను పెళ్ళిచేసుకుంటే ఎలా పోషించాలి?

నాగుండె గుడిలో దేవతలా కొలువైన రమని పెళ్ళిచేసుకుని నాలానే ఆకలి పస్తులతో చంపనా?

కళకళలాడే ఆకళ్ళు నా సాంగత్యంలో నిర్జీవమైపోవూ? తళతళలాడే ఆ చెక్కిళ్ళు కన్నీటి చారికలతో ఎండిపోయి అసహ్యంగా తయారవ్వవూ?

గుక్కవట్టి ఏడున్తున్న పిల్లల ఏడ్పులతో...వర్షం వడితే కారిపోయే ఇంటిలో...తినడానికి తిండిలేక...కట్టడానికి బట్టలేక మా ఇద్దరి మధ్య ప్రేమ వటావంచలై బతుకు భయంకరంగా మారితే...అటువంటి అమృతమయి...ప్రేమమూర్తి...నా చేతకానితనానికి...అసహనంతో చిటపటలాడుతుంటే...ఓహ్





### చేతకానిదాన్నా!

ఒకప్పుడు నన్ను చూసిన నిర్మాతలు దర్శకులు నీకు నటన చేతకాదు, నువ్వు నటించలేవు పో, మోడలింగ్ చేసుకో అంటూ ఏవగించుకున్నారు. ప్రపంచ సుందరి కిరీటం గెలుచుకున్న నేను ఆరోజు ఎంత ఏడ్చానో. నటిగా పనికిరావు పో అన్నారు. ఇటు మోడలింగ్ వాళ్ళు తగుదునమ్మా అంటూ ఫీల్డుకెళ్ళావుగా ఏమయ్యిందిప్పుడు? అంటూ ఎద్దేవా చేసారు. అటు మోడలింగ్‌కీ వెళ్ళలేక ఇటు నటించలేక ఆఫర్లు రాక నలిగి పోయాను. అయితే ఎవరైతే నన్ను నటిగా పనికిరావు పో అన్నారో వాళ్ళంతా నా ఇంటిముందు క్యూలో నుంచున్నారు. బ్లాంక్ చెక్కులు ఆఫరిస్తున్నారు. వచ్చే రెండు మూడు సంవత్సరాల్లో ప్రారంభం కాబోయే సినిమాలకు డేట్లు తీసుకుంటున్నారు. ఇది భలే థ్రిల్లింగ్‌గా ఉంటుంది.

భగవాన్! ఆ పరిస్థితి నాకు రాకూడదు.

రమ అందానికి, ఆస్తికి తగ్గవ్యక్తితో పెళ్ళవ్వాలి. చక్కటి భర్త...పిల్లా పాపలతో సంసారం సాగించాలి. వాళ్ళు కారుమీద తిరుగుతుంటే...ఆ కారు రేపిన దుమ్ములో నేను నిలబడి వాళ్ళని ఆనందంగా చూడాలి. అదే నా జీవిత లక్ష్యం.

ప్రతిక్షణం...మేమిద్దరం ఒకరికోసం ఒకరం తపించిపోయినా...ఏనాడూ ఆమె ముందు నా ప్రేమకోసం మనసు విప్పి చెప్పలేదు. పొరపాటున నోరుజారి చెబితే జీవితాంతం నాకోసం ఉండిపోతుంది. ఇక ఎవరినీ పెళ్ళి చేసుకోదు. నాకోసం ఆమె జీవితం మోడువారడం ఇష్టంలేక ఒక ఫైన్‌మార్నింగ్ ఆమెతో కలవకూడదని నిశ్చయించుకున్నాను.

ఆ తర్వాత కొన్నాళ్ళకి రమ తన పెళ్ళి శుభలేఖ పట్టుకుని వచ్చినపుడు నా పిరికి గుండె ఆగిపోలేదు. మూగగానే రోదించింది.

అలా నా జీవితం నుండి రమ నిష్క్రమించింది. కానీ, ఆమె జ్ఞాపకాల నీడలు నన్ను వెంటాడుతూనే ఉన్నాయి.

ఆ తర్వాత కొన్నాళ్ళకి రమ మావూళ్ళో అనుకోకుండా తటస్థించింది. రమలో పూర్వపు చలాకీదనం లేదు. కళ్ళలో వెలుగులేదు. ముఖంలో జిలుగులేదు.

ఏమైంది? నా రమకేమైంది?

ఇద్దరం...అలా నడుచుకుంటూ ఘాట్‌రోడ్‌వైపు వెళ్ళాం.

"రమా ఎంతలా మారిపోయావ్?" నా గొంతులో నాకే తెలియని అనంతమైన వేదన...రోదన.

"నీతో జీవితం పంచుకోలేని నా పిరికితనానికి తగిన శాస్తే జరిగింది శ్రీ" శూన్యంలోకి చూస్తూ చెప్పింది.

"పిరికితనం నీది కాదు. నాది. గొంగళిపురుగు లాంటి నా జీవితం సీతాకోకచిలుకలా మారుతుందని ఊహించి ఉంటే నిన్ను చేజార్చుకునేవాడిని కాదు" అన్నాను.

"నన్ను పెళ్ళి చేసుకోవడం నీకిష్టం లేదేమో...అనుకున్నాను. లేకపోతే నీ పేదరికం మన పెళ్ళికి అడ్డువచ్చేది కాదు. ఇప్పుడు నాకీ నరకం తప్పేది" రమ కళ్ళలో నీళ్ళు సుళ్ళు తిరుగుతున్నాయి.

"చెప్పు రమా...ఏం జరిగింది?" నా గొంతులో ఆతృత, మార్దవం కలగలసినై.

"ఆయన ఒక శాడిస్ట్. ఇంత అందగత్తెవి కదా! నిన్ను ఎవరూ ప్రేమించ లేదా? అని అడిగారు. మనిద్దరి మధ్య ఉన్న పవిత్రమైన స్నేహం గురించి చెప్పాను. ఆయన అర్థం చేసుకోలేదు. అప్పట్నించి ప్రతిరోజూ నరకాన్ని చూపిస్తున్నారు" భోరున ఏడుస్తూ నా ఒళ్ళో తలపెట్టి చెప్పింది.

నావేదన ఎవరితో చెప్పుకోను? రమని ఓదార్చడానికి నాకు మాటలు రాలేదు. దుఃఖం సుళ్ళు తిరుగుతోంది. మనసు బరువెక్కింది.

నేను కాంపిటీటివ్ ఎగ్జామ్స్ రాస్తానని, ఒక పెద్ద ఉద్యోగానికి సెలక్ట్ అవుతానని నామమాత్రంగా ఊహించి ఉంటే ఈనాడు మా జీవితాలు ఇలా ఉండేవికావు.

గయ్యాళి భార్యతో నేను, శాడిస్ట్ భర్తతో ఆమె ప్రతిక్షణం నరకం అనుభవించిన మా జీవితాలు చలం సృష్టించిన మైదానంలో విహరించేవి. తిలక్‌చెప్పిన వెన్నెల్లో అందమైన ఆడపిల్లలయ్యేవి.

అనుకున్నవి జరక్కపోవడమే జీవితం.

* * *

టీ పాయ్‌మీద కప్పుపెట్టి ఉత్తరం విప్పాను. రమ రాసిన అపురూపమైన ఉత్తరం అది.

"శ్రీ! క్షేమమా? నేను మామూలే... వాడిపోయిన వసంతంలో మూగవోయిన కోయిలలా ఉన్నాను. నువ్వులేని సాయంత్రాలు అదంగా ఎలా ఉంటాయి నేస్తం? కాలేజీ వేసవి శలవులిచ్చినట్టు ఎంత నిస్తేజంగా ఉంది? మనం రోజూ కొంత దూరం నడిచి వెళ్ళి విశ్రమించే 'మదుం' నాలానే నిర్జీవంగా...మన దేవుడి చెరువులోని మంటపం... ఆత్మహత్య చేసుకుంటున్న అభాగినిలా ఎంత భయానకంగా ఉంది?

నీ ఒడిలో తలపెట్టి ఈ బాహ్య ప్రపంచాన్ని మరిచిపోవడానికి.... నీ కళ్ళలోని చల్లదనాన్ని...ఒడిలో వెచ్చదనాన్ని ఆస్వాదించడానికి వస్తున్నా. నా కోరిక నెరవేరుస్తావు కదూ. జీవచ్ఛవంలా బతుకుతున్న ఈ దీనురాలికి నీతో గడిపే కొద్ది క్షణాలే...కొన్ని యుగాలు నెమరు వేసుకునే అదృష్టం కల్పిస్తావు కదూ!"

రమ

మనసంతా తీరని వేదనతో నిండి పోయింది.

వంటింట్లో నుంచి మావిడ వంట గిన్నెల శబ్దం. మా పిల్లల ఏడ్పుల శబ్దానికి అందమైన ఊహాప్రపంచం భళ్ళున బద్దలైంది.

చీకటి ఉదయించడంతో ఆలోచన్లు అస్తమించాయి.

* * *

ఒక స్థిర నిశ్చయానికొచ్చాను.

ఎలాగైనా రమతో పొందు పంచుకోవాలి. నాకు భార్య దగ్గర... తనకి తన భర్త దగ్గర దొరకని సుఖాన్ని కలిసి పంచుకోవాలి. ఎప్పటికైనా కాలి బూడిదయ్యే ఈ శరీరాలు అపవిత్రం చెందడంలో తప్పేముంది?

ఆ సుఖమయ క్షణాన్ని జీవితాంతం తీపి గుర్తుగా చేసుకుని బ్రతికెయ్యాలి?

ఆరోజు రమ ఊళ్ళోకొస్తున్న రోజు.

ఆఫీసుకు శలవు పెట్టి ఇంట్లో ఆఫీసుకని చెప్పి బయలుదేరాను.

రమతో ఆ అనుభవం ఊహించుకుంటే మనసంతా తీయగా మూలిగింది. బస్టాండు చేరుకున్నాను.

వెళ్ళే బస్సులు...వచ్చే బస్సులు... అయినా నా దేవత జాడ కనిపించలేదేం?

"ఎలాగనీ...ఎలాగనీ...ఈ మనసం దాక వేచి ఉండాలని..." కృష్ణశాస్త్రి పలకరిస్తున్నాడు.

దూరంగా...చేయి వూపుతూ...చిన్నగా నవ్వుతూ...రమ.

నాగుండె వేగం హెచ్చింది.

"ఎంత సేపైంది వచ్చి" ప్రశ్నించింది.

"ఇప్పుడే" అని చెప్పి బస్సు వైపు దారితీసాను. రమ నన్ను అనుసరించింది.

మేం వెళుతున్నది పల్లెటూరు. బస్ మెయిన్‌రోడ్‌లో దిగి ఓ పదికిలోమీటర్లు కాలిబాటన నడవాలి.

బస్ బయలుదేరింది. అరగంటలో బస్ మెయిన్‌రోడ్డులో దించింది. బస్‌దిగి కాలిబాటపట్టాం. ఎర్రటి ఎండ మాపాలిట వెన్నెల్లా ఉంది.

"రమా! ఏమైనా మాట్లాడు" అన్నాను.

బ్యాగ్‌లో నుండి నవీన్ తీరని దాహ నవల తీసి -

"ఇందులో కూడా ఇలాంటి సీన్ ఒకటుంది" అంది.

నిజమే...అందులో హీరో హీరోయిన్లు పెళ్ళికి బయలుదేరి బస్‌మిస్ అయి ఎర్రటి ఎండలో అలా నడుస్తుంటారు.

అలా తీరని దాహం గురించి చర్చించుకుంటూ వూరు చేరుకున్నాం. మా పిన్ని మమ్మల్ని చూసి సాదరంగా ఆహ్వానించింది. మా పిన్నికి రమ గురించి తెలుసు. ముందుగానే ఉత్తరం రాయడం వలన మాక్కావలసిన ఏర్పాట్లు చేసారు. స్నానం కానిచ్చి భోజనాలు చేసి మాకై కేటాయించిన ఇంట్లోకెళ్ళాం.

ఎవరూలేని ఏకాంతం. యుగాల నుండి నిరీక్షిస్తున్నది ఇటువంటి క్షణం కోసమే.

"రమా!" అంటూ ఆర్తిగా కౌగిలించుకున్నాను.

రమ నన్ను తీగలా అల్లుకుని వెక్కి వెక్కి ఏడ్చింది. ఆమె కళ్ళు తుడిచి నుదుటిమీద ముద్దుపెట్టాను.

నాచేతులు ఆమె వీపు భాగాన్ని తడుముతున్నాయి. నా పెదవులు ఆమె పెదవులతో పెనవేసుకున్నాయి. ఆమె వక్షద్వయం నా గుండెకు అదుముకుంటే, వీపుమీద నుండి దాటిన నా చేతులు ఆమె పిరుదుల్ని గట్టిగా నొక్కాయి.

రమలో వేడి నిట్టూర్పులు ప్రారంభమయ్యాయి.

ఆమె ఉదర భాగం మీద చేత్తో నెమ్మదిగా రాస్తుంటే...నా చేతి వేళ్ళు నా తలలోకి జొనిపి తన వక్షస్థలానికి గట్టిగా హత్తుకుంది. ఆమె మెడవంపులో ముద్దుపెడితే...కళ్ళు అరమోడ్పులవుతుంటే కలకూజితంలా శబ్దం చేసింది.

ఆకాశం నిండా దట్టంగా కమ్ముకున్న మేఘాలు భూమాతని బోరుమంటూ వర్షించే క్షణాలవి.

అంతే - క్షణంలో వెయ్యోవంతు.

రమ నన్ను ఒక్క తోపుతోసింది. మంచుకొండల మీద నుండి భగభగమండే మంటల్లో పడ్డాను. నాకేమీ అర్థం కాలేదు. మెదడు మొద్దుబారిపోయింది. స్థాణువులా ఉండిపోయాను.

"శ్రీ! ఇక్కడ నుండి వెంటనే వెళ్ళిపోదాం"

ఆ మాట తప్పించి నాకేం వినబడలేదు.

* * *

ఆ వారం తిరక్కముందే రమ దగ్గర నుండి ఉత్తరం.

ఆతృతగా విప్పాను.

ప్రియనేస్తం!

నన్ను క్షమిస్తావు కదూ! ఆ 'క్షణం' కోసమే మనమిద్దరం ఇన్నాళ్ళు వేచి వున్నాం. అటువంటి అపురూప క్షణం మనజీవితంలో ఇక తొంగిచూడదేమో!

ప్రేమ అనేది అద్భుతమైన భావం. ఇన్నాళ్ళా, ఇన్నేళ్ళూ మనం ఒకరి జ్ఞాపకాలలో ఒకరం అజరామరంగా ఉన్నామంటే దానిక్కారణం మనిద్దరి మధ్య ఉన్న పవిత్రమైన బంధమే.

క్షణకాల సుఖకోసం ఆ పవిత్ర బంధాన్ని శాశ్వతంగా పాడుచేసుకోవడం ఇష్టంలేదు. ఆ రెండు క్షణాల కలయిక తర్వాత ఓస్ ఇంతేనా అన్న భావం ఇద్దరిలో ఎవరికి వచ్చినా ఇక మనమధ్య ప్రేమకి సమాధి కట్టినట్టే.

నీప్రేమలేని క్షణాన నేను లేను. నీకోసం ఊహిస్తూ నీ రూపాన్ని స్మరిస్తూ...నీ పేరుని జపిస్తూ అనుక్షణం నీ ఆలోచనలలో బతికే ఈ పిచ్చిది నీ చులకన భావాన్ని భరించలేదు నేస్తం.

నాకు తెలుసు...నా మీద నీకు కొండంత ప్రేమ ఉంది. గోరంత సెక్స్‌కోసం దాన్ని ఫణంగా పెట్టలేను. నన్ను, నాప్రేమని అర్థం చేసుకుంటే చెప్పు. లేదంటే నీకు ఆ రెండు క్షణాల 'సుఖా'న్నిచ్చి నేను ఈ లోకాన్ని వదిలేస్తాను. - రమ

ఉత్తరం పూర్తి చేసిన నాకు కళ్ళు మసకబారాయి. అందుకే 'ఆడది ఆకాశంలో సగం' అంటారు. ఆడదాన్ని ప్రేమ అనంతమైనది. మగాడి ప్రేమ మృత ప్రాయమైనది.

'తీరని దాహం' నవలలోని హీరో హీరోయిన్లలా మా మధ్య ఉత్తరాలు నడవడంలేదు. ఎందుకంటే మాది 'తీరిన దాహం' కదా!



### బాధ

శివపార్వతి డ్రామాలాడి స్టేజీ నటిగా మంచిపేరు ప్రతిష్టలు తెచ్చుకొని వచ్చిన నటి. అయితే పరుచూరి బ్రదర్స్, రామానాయుడు గార్ల ప్రోత్సాహంతో ఇంతవరకూ వచ్చానంటుంది. మేం మొదట్లో సినిమాని చాలా అపురూపంగా చూశాం. తీరా ఫీల్డు కొచ్చిన తర్వాత సినిమా ఫీల్డుకి కావలసింది ప్రతిభ మాత్రం కాదని అర్థం అయింది. నటికి కావలసింది వినయం, విధేయత ప్రతిభ అనుకుంటే పొరపాటే. నటిని ప్రమోట్‌చేసే గాడ్‌ఫాదర్ కావాలి. ప్రమోట్ చేయించుకోగలిగే చాకచక్యం కావాలి. బహుశా ఈ రెండు టాలెంట్లూ లేనందువల్లనే ఆశించిన స్థాయిలో సక్సెస్ కాలేకపోయాను. ఈరోజు తల్లి, వదిన పాత్రల్లో రాణించగలను. అయినా నన్ను గుర్తుపెట్టుకొన్న ప్రొడ్యూసర్లు, డైరెక్టర్లు కొద్దిమందే అవకాశాలిస్తున్నారంటే మిగతా వాళ్ళ దృష్టిలో నేను పడనట్టే కదా! అంది బాధగా.